# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి: 11 | సంచిక: 262 | బుధవారం | 02-04-2025 | పేజీలు: 05 | వెల రూ. 3 | www.epaperjournalistdiary.com


## లక్నోను చిత్తు చేసిన పంజాబ్
పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయం



7లో..

# లీగల్‌గా వెళుతున్నాం

## ఆందోళన వెనక రాజకీయ కారణాలు

**విద్యార్థులను కన్విన్స్ చేసేందుకు ప్రయత్నిస్తాం**

**ప్రజాసంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లకుండా చూడండి**

**మంత్రుల బృందానికి సీఎం కీలక ఆదేశాలు**

జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ అడుగులు ఆసక్తికరంగ మారాయి. ప్రతిపక్షాలకు కౌంటర్ ఇస్తూనే, మరోపక్క విద్యార్థి సంఘాలను ఎలా కన్వీన్స్ చేయాలన్న దానిపై చర్చోపచర్చలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి సూచనతో ప్రజాసంఘాలతో మంత్రుల బృందం భేటీ అయ్యింది. ప్రొ.హరగోపాల్, ఎమ్మెల్సీ కోదండరామ్, పలువురు ప్రజాసంఘాల నేతలతో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు. హెచ్‌సీయూ భూముల వివాదం, కేటాయింపులు, కోర్టు కేసుల వంటి అంశాలపై ప్రజాసంఘాలకు వివరాలు అందజేసినట్లు తెలిసింది. ఈ భూములకు సంబంధించి సుదీర్ఘ కాలంగా కోర్టులో కేసు నడుస్తున్నా ఏనాడు హెచ్‌సీయూ ఈ కేసులో ఇంప్లీడ్ కాలేదని తెలిపారు. సుప్రీకోర్టు తీర్పునకు అనుగుణంగా ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వేలం

మిగతా 2లో..



## హెచ్‌సీయూ భూముల వేలాన్ని అడ్డుకోండి

**పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలు**

**కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతి పత్రం అందజేత**

**రాబర్ట్ వాద్రాకు కట్టబెట్టేందుకే భూముల వేలం**

**బీజేఎల్పీనేత ఏలేటి సంచలన ఆరోపణ**

**ప్రతిపక్షాల రాద్ధాంతం ఇది: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



జర్నలిస్ట్ డైరీ, ఢిల్లీ(ఏప్రిల్ 01):
పార్లమెంట్ వేదికగా హెచ్‌సీయూ భూవివాదంపై చర్చ జరిగింది. బీజేపీ ఎంపీలు ఉభయసభల్లో ఈ అంశంపై చర్చించారు. 400 ఎకరాల భూముల వివాదాన్ని మంగళవారం బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ప్రస్తావించారు. రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. తెలంగాణ ప్రభుత్వం 400 ఎకరాల వర్శిటీ భూములను అమ్ముకునేందుకు ప్రయత్నం చేస్తోందని.. దీనిని తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం ఆ భూములను ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవాలని చూస్తోందని..

మిగతా 2లో..

## మైహోమ్‌కు 25 ఎకరాలు ఎలా ఇచ్చారు?

**పర్యావరణం దెబ్బతింటుందని అప్పుడు తెలియదా?**

**బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కట్టబెట్టారు**

**కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి కౌంటర్**



జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):
హైదరాబాద్‌లోని మై హోం విహంగ వద్ద విద్యార్థి నాయకులతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు లేని ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. ఈ భూములు ప్రైవేట్ వ్యక్తులకు చెందాలని కొందరు భావించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మై హోం విహంగకు 25 ఎకరాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఇక్కడ పెద్ద భవనాలు నిర్మించారని, రెండు భవనాలకే వంద ఫీట్ల రోడ్డు వేశారన్నారు. ఉద్యోగ సంఘాలకు కేటాయించిన భూమిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తప్పుడు పేర్లతో 20 ఎకరాలు ఆక్రమించే ప్రయత్నం చేశారని బల్మూరి వెంకట్ ఆరోపించారు. ఆ 20 ఎకరాలు తిరిగి ప్రభుత్వం లాక్కుంటుందనే భయంతోనే శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై బురదజల్లేలా మాట్లాడుతన్నారని అన్నారు. పర్యావరణం దెబ్బతింటుందని, మై హోం విహంగాకు 25 ఎకరాలు ఇచ్చినప్పుడు కేటీఆర్‌కు కనిపించలేదా? ప్రశ్నించారు. లోపాయికారీ ఒప్పందాలు లేకపోతే మై హోం నిర్మాణం చేస్తున్నప్పుడు ఎందుకు స్పందించలేదని అడిగారు. వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రభుత్వ భూమిని మై హోంకు కట్టబెట్టారని అన్నారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే 25లో 2004లో 534 ఎకరాలు ప్రభుత్వానికి

మిగతా 2లో..

## కూల్చివేతలు ఫ్యాషన్‌గా మారకూడదు

**దేశంలో రూల్ ఆఫ్ లా ఒకటి ఉంది**

**యోగి సర్కార్ బుల్డోజర్ సంస్కృతిపై సుప్రీం సీరియస్**

**బాధితులకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం**



జర్నలిస్ట్ డైరీ, ఢిల్లీ(ఏప్రిల్ 01):
యూపీలోని యోగి సర్కార్‌పై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో స్పందించింది. నివాస భవనాల కూల్చివేతలు అమానవీయం, చట్టవిరుద్ధం అని జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేసింది. 2021లో ప్రయాగ్ రాజ్ లోని ఒక న్యాయవాది, ఒక ప్రొఫెసర్ తో పాటు మరో ముగ్గురి ఇళ్లను ప్రయాగ్ రాజ్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారులు కూల్చివేసిన కేసులో సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బాధితులకు ఆశ్రయం పొందే హక్కు లేదా? అని ప్రశ్నించింది. ఆశ్రయం పొందే హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో అంతర్భాగమని అధికారులు గుర్తించుకోవాలంది.

మిగతా 2లో..

## తెలంగాణలో కంటే.. ఏపీలోనే ఫించన్లు ఎక్కువ!

**ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చు**

**సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు**



జర్నలిస్ట్ డైరీ, బాపట్ల(ఏప్రిల్ 01):
ధనిక రాష్ట్రమైన తెలంగాణలో కంటే ఏపీలోనే ఎక్కువ పింఛను ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో సంపద సృష్టించి ప్రజల కోసం ఖర్చు చేస్తానని నాయుడు అన్నారు. ప్రజాసేవలో భాగంగానే పింఛను నగదు ఇచ్చే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన పనులు అని చెప్పారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో పర్యటించిన సీఎం.. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..




## నెలాఖరులోగా కొత్త అధ్యక్షుడు

**కసరత్తులు చేస్తున్న బీజేపీ అగ్రనేతలు**

**ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు తప్పనిసరి**

2లో..



## ప్రస్తుతానికి ఓకే!

**సద్దుమణిగిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం**

**పాత ఒప్పందం ప్రకారమే టికెట్లు**

**సన్ రైజర్స్‌కు సహకరిస్తామని హెచ్‌సీఏ ప్రకటన**

**మరోవైపు కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ**

జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగింది. మంగళవారం సన్ రైజర్స్ ప్రతినిధులతో హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిపిన చర్చలు

మిగతా 2లో..



4లో..

**బంగారం @రూ. 94,000**

3లో..

**కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు**

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



# ప్రస్తుతానికి ఓకే!

(మొదటి పేజీ తరువాయి)

తాత్కాలికంగా సఫలం అయ్యాయి. సన్ రైజర్స్, హెచ్‌సీఏ, బీసీసీఐ మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందాన్ని పాటించాలని ఎస్ఆర్‌హెచ్ ప్రతిపాదించింది. పాత ఒప్పందం ప్రకారమే స్టేడియం సామర్థ్యంలోని 10 శాతం కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు కేటాయించనున్నారు. ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్‌హెచ్‌కు పూర్తిగా సహకరిస్తామని హెచ్‌సీఏ హామీ ఇచ్చింది. చర్చల అనంతరం వివాదాలన్నీ ముగిశాయని హెచ్‌సీఏ ఎస్ఆర్‌హెచ్ ప్రకటించాయి. ఇదిలా ఉండగా.. ఉచిత పాస్‌ల కోసం సన్ రైజర్స్ హైదరాబాద్‌పై హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్ల వేధింపులను సర్కారు సీరియస్‌గా తీసుకున్నది. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ సోమవారం విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొత్తకోట శ్రీనివాస రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సన్‌రైజర్స్ యాజమాన్యంపై హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు ప్రవర్తనపై ఉన్న అభ్యంతారాలు ఏమిటి? జగన్ ఎందుకు ఆలా వ్యవహరించారు? ఆయన వెనుక బీఆర్ఎస్ లీడర్లు ఉన్నారా? అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు విచారణ జరుపుతున్నారు.



# కూల్చివేతలు ఫ్యాషన్‌గా మారకూడదు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో రూల్ ఆఫ్ లా అంటూ ఒకటి ఉంటుందని నివాస భవనాల కూల్చివేత ఫ్యాషన్‌గా మారకూడదని కోర్టు అభిప్రాయపడింది. బాధితులకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రయాగ్ రాజ్ డెవలప్ మెంట్ అథారిటీని ఆదేశించింది. ఆరు వారాల్లో పరిహారం చెల్లింపు జరగాలని ఆదేశించింది. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తమ ఇళ్లు నిర్మించుకున్న భూమిని హత్యకు గురైన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌కు చెందినదిగా అధికారులు పొరపాటున గుర్తించారని కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా కూల్చివేత నోటీసులు అందజేసిన తీరుపై అధికారులను కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్తుల వద్ద నోటీసులు అతికించారని ప్రభుత్వం తరపున న్యాయవాది చెప్పగా, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులు ఎందుకు పంపారని కోర్టు ప్రశ్నించింది. ఈ అక్రమ కట్టడాల వ్యాపారాన్ని ఆపాలి. దీనివల్ల వారు తమ ఇళ్లను కోల్పోయారని కోర్టు అధికారుల మండిపడింది. ప్రతి కేసులో బాధితులకు రూ. 10 లక్షల పరిహారం చెల్లించండి. అలా చేయడం ద్వారా ఈ అధికారం ఎప్పుడూ తగిన ప్రక్రియను అనుసరించాలని గుర్తించుకుంటుందని కోర్టు పేర్కొంది.



# హెచ్‌సీయూ భూముల వేలాన్ని అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వర్సిటీకి కేటాయించిన ఆ భూముల్లో ఎంతో విలువైన వృక్ష సంపద ఉందని, నగరానికి ఊపిరితిత్తుల వంటి అడవిని సర్వ నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇదే అంశంపై లోక్ సభలో పలువురు తెలంగాణ బీజేపీ ఎంపీలు జీరో అవర్లో లేవనెత్తారు. వర్సిటీకి కేటాయించిన భూములకు మార్కింగ్ చేయాలని కేంద్రాన్ని కోరారు. అనంతరం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేష్ లు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతి పత్రం అందించారు.

**రాబర్ట్ వాద్రాకు కట్టబెట్టేందుకే: బీజేఎల్పీ నేత ఏలేటి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం నడుస్తోన్న వేళ తెలంగాణ బీజేపీ కీలక నేత, ఆ పార్టీ ఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములను ప్రియాంకా గాంధీ భర్త అయిన రాబర్ట్ వాద్రాకు కట్టబెట్టే కుట్రకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపాడని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి తన పదవి కాపాడుకోవడానికి, సోనియా గాంధీ దగ్గర మెప్పు పొందడానికి రూ.40 వేల కోట్ల భూమిని కేవలం రూ.20 వేల కోట్లకే రాబర్ట్ వాద్రా బినామీకి అమ్ముతున్నాడని ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయి: టీపీసీసీ చీఫ్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం గాంధీ భవన్లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రభుత్వం హెచ్సీయూ భూములను లాక్కోవడం లేదని స్పష్టం చేశారు. ఆ భూములకు బదులుగా ఎప్పుడో వేరేచోట భూములు కేటాయించామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కోర్టు కేసులో ఉన్నందున ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదని.. కోర్టు కేసులో ప్రభుత్వం గెలిచినందున.. వాటిని స్వాధీనం చేసుకుంటున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని ఈ విషయాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నెలాఖరులోగా కొత్త అధ్యక్షుడు



**జర్నలిస్ట్ డైరీ, ఢిల్లీ(ఏప్రిల్ 01):** ఏప్రిల్ నెలాఖరులోగానే భారతీయజనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకొనే అవకాశం ఉంది. 13 రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తర్వాత 13 రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల పేర్లను పార్టీ ప్రకటిస్తుందని బీజేపీ వర్గాలవారు తెలిపాయి. పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ఈ నెల 4వ తేదీతో ముగుసిన వెంటనే అధికార బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే రాష్ట్రాలలో బీజేపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం మొదలైంది. మార్చి 15 నాటికే ఈ ఎన్నికల ప్రక్రియపూర్తవుతుందని భావించినా, పార్లమెంటు సమావేశాల కారణంగా మరి కాస్త ఆలస్యం అయింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక దాదాపు పది నెలలుగా పెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే. 13 రాష్ట్రాలలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయిన వెంటనే కొత్త అధ్యక్షులను ప్రకటిస్తారు. వచ్చే వారంలోనే ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల పేర్లు ప్రకటిస్తారు. మొత్తం 19 రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల పేర్లు ప్రకటించిన తర్వాత జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మొదలవుతుంది. 2019నుంచి బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జేపి నడ్డా ఉన్నారు. 2020 జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా నడ్డా ఏకగ్రీవంగా ఎన్నికై, అమిత్ షా నుంచి బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకూ పొడిగించారు. నడ్డా కొత్త ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టిన తర్వాత , కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యం అయింది. కొత్త అధ్యక్ష అభ్యర్థి కి ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు తప్పని సరిగా ఉండాల్సి ఉంటుంది.


# హైదరాబాద్‌లో జర్మన్ యువతిపై అత్యాచారం

**నాగర్ కర్నూల్ ఘటన మరవకముందే మరొకటి**

**బాధితురాలిని పరామర్శించిన బీజేపీ నేత శిల్పారెడ్డి**

**ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్య**

**రేవంత్ సర్కార్ నిర్లక్ష్య ధోరణిపై మండిపాటు**



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):** హైదరాబాద్ నగరంలోని పహాడీషరీఫ్ పీఎస్ పరిధి లో సోమవారం రాత్రి జర్మనీకి చెందిన ఓ యువతిపై అత్యాచారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. నగరాన్ని సందర్శించేందుకు ఇటీవల హైదరాబాద్ జర్మనీకి చెందిన యువతి వచ్చింది. మీర్‌పేట మందమల్లమ్మ సెంటర్ వద్ద గతరాత్రి ఒంటిరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంది. ఆమెను చూసిన కొందరు కామాంధులు.. తాము లిఫ్ట్ ఇస్తామని యువతిని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు కారులో ఎక్కింది. అనంతరం ఆమెను పహాడీ షరీఫ్ శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. కారులోనే యువకులు ఒక్కొక్కరు వంతులవారీగా బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. మొత్తం ముగ్గురు యువకులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం ఘటన జరిగిన నిర్మానుష్య ప్రాంతంలోనే ఆమెను వదిలేసి పరార య్యారు. ఘటన జరిగిన కాసేపటికి తేరుకున్న యువతి.. నేరు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. రెండు బృందాలుగా విడిపోయి నిందితుల కోసం గాలిస్తు న్నారు. ఆ ఏరియాలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న నాగర్ కర్నూల్ ఘటన, నిన్న పాతబస్తీ దారుణ ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గంటకు మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్నారు. తాజా ఘటనలో ఒక వర్గం యువకులపై ఆధారాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవట్లేదని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటి దారుణ ఘటనల్లో కూడా ఓట్ల గురించి ఆలోచిస్తూ ఉండటం సిగ్గుచేటు అన్నారు. వెంటనే ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి, కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






## 4P పథకం

# బాబు గారూ మీ దారేది?

**కేంద్రీకరణా? వికేంద్రీకరణా!**

పేదరికంలేకుండా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది నాడు ప్రకటించిన పబ్లిక్ (గవర్నమెంటు) ప్రయివేట్ (ఇన్వెస్టర్స్) పీపుల్ (ప్రజలు) పార్టిసిపేషన్ కాన్సెప్ట్ లో అస్పష్టత ఏంది. ఈ "4పి" పథకానికి ఆగస్టు 15 కల్లా తుదిరూపం ఇస్తామన్నారు. ఈ లోగానే ఈ పథకంపై ఆర్థిక, సాంఘిక వేదికల మీద చర్చ జరగవలసిన అవసరం వుంది. వనరుల ఆధారంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఎక్కడికక్కడ ప్రోత్సహించే వికేంద్రీకరణ విధానాలు అమలైతేనే "4పి" సఫలం కావచ్చు! పేదలకు సహాయం చేయడం, అవసరానికి ఆదుకోవడం మన సంఘంలోనే వుంది. రంజాన్ ప్రార్థనలకు ముందు ముస్లింలు పేదలకు "ఫిత్రా" (దాన ధర్మాలు) చేస్తారు. క్రైస్తవులు తమ ఆదాయాల నుంచి కొంత సొమ్ము చర్చికి ఇస్తారు. హిందువులు ప్రతీ వైదిక క్రతువులో దానధర్మాలు దక్షిణలు ఇస్తారు. వ్యాపారస్తులు యాచకులకు రోజూ కొంత డబ్బు ఇస్తారు. ఇవన్నీ పేదలకు సాయపడేవే! మనుషుల అభిరుచి, శ్రమ నుంచి ఆయా రంగాలు వికసిస్తాయి. సంపదలు జమకూడతాయి. పరస్పర ఆధారిత సమాజంలో ఆర్థిక వనరులు పంపిణీ తీరునిబట్టే ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. పేదల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గ్రామస్వరాజ్యమే ఇందుకు పరిష్కారమని గాంధీజీ ఎప్పుడో సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామాలు యూనిట్ గా వికేంద్రీకరణ విధానాలు అమలయ్యేవి. 1972 లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం విఫలమయ్యాక హైదరాబాద్ కు వలసలు మొదలయ్యాయి. కోస్తా రాయల సీమ ప్రాంతాల క్రీమ్ అంతా రాజధాని చేరుకుంది. అక్కడే డబ్బు తిరిగింది. అక్కడే సంపదలు పోగుపడ్డాయి. ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవమై ప్రపంచాన్ని చుట్టేస్తున్నపుడు చంద్రబాబు హైదరాబాద్ మీదే దృష్టిపెట్టారు. ఈ కేంద్రీకృత విధానంవల్ల హైదరాబాద్ కు ప్రపంచంలో ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. అక్కడ సంపదలు పెరిగి లక్షల మందికి ఉపాధి కేంద్రమైంది. అయితే మరో నగరం వృద్ధి కాకపోవడం వల్ల రాష్ట్ర విభజన నాటికి ఆంధ్రప్రదేశ్ నెత్తి మీద గొడుగులేని రాష్ట్రమైపోయింది. అమరావతిలో కూడా చంద్రబాబు కేంద్రీకృత ఆర్థిక విధానాన్నే అవలంబిస్తున్నట్టు అర్థమౌతోంది. అక్కడ పబ్లిక్ ప్రయివేట్ పార్టిసిపేషన్ (3P) విధానం ఉంది. విదేశీ సంస్థలు లేదా అత్యంత సంపన్నమైన కంపెనీలు మాత్రమే అక్కడ పెట్టుబడులు పెట్టగలుగుతాయి. ఇందులో సంపదల పంపిణీ పేదరికాన్ని తొలగించడానికి నేరుగా ఉపయోగపడదు. ఎక్కడికి అక్కడి ఆర్థిక వనరుల పంపిణి జరగాలంటే వికేంద్రీకరణ తప్ప మరో మార్గం లేదు. వైద్య ఆరోగ్యరంగాన్నే ఉదాహరణగా తీసుకుందాం! చంద్రబాబు విధానాల వల్ల ఇప్పటి ఆంధ్రప్రదేశ్ లో 20 వరకూ ప్రయివేట్ మెడికల్ కాలేజీలు వచ్చాయి. వాటి యాజమాన్యాలన్నీ స్థానికంగా ఉన్నవే! వీటిలో కార్పొరేట్ యాజమాన్యాలు లేవు. ఆదాయ వ్యయాలు అక్కడక్కడే తిరుగుతూ ఉంటాయి. సర్వీసులు, సప్లైల ద్వారా వందల మందికి పని డబ్బు దొరుకుతోంది. వేలమంది పేషెంట్లకు ప్రయివేట్ హాస్పిటల్స్ కంటే 50 నుంచి 60 శాతం తక్కువ ఖర్చుకే వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. వైద్యం ఖర్చులకు ప్రజల ఆదాయాలకు పొంతన కుదరక జబ్బు పడిన వారు మధ్యతరగతి వారైతే పేదలుగా అప్పుల్లోకి , పేదలైతే నిస్సహాయమైన దరిద్రంలోకి కూరుకుపోతున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకం వల్ల టీచింగ్ హాస్పిటల్స్ లో పేషెంట్ల ఖర్చు 80 నుంచి 90 శాతం తగ్గిపోయింది. ఈ మిగుళ్ళ ప్రయోజనం స్థానికులకే దక్కుతోందంటే అది వికేంద్రీకరణ ఫలితమే! ప్రతీ ప్రభుత్వమూ ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వకుండా హాస్పిటల్స్‌ను అప్పులు వడ్డీల భారాల్లోకి నెట్టేస్తూనే ఉంది. ఇందులో జగన్‌కి, చంద్రబాబుకి ఏ మాత్రం తేడాలేదు. పేదల సంక్షేమానికి వేలకోట్లు ఖర్చు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి కూడా అనారోగ్యాలే ప్రజల్ని దరిద్రంలోకి నెట్టేస్తున్నాయన్న స్పృహ లేకపోవడం ఆశ్చర్యకరం. వైఎస్ ముద్ర ఉన్న ఆరోగ్యశ్రీకి చంద్రబాబు ఏదైనా ప్రత్యామ్నాయాన్ని ఆలోచిస్తున్నారేమో తెలియదు. 4P పథకం కోసం దాతల్ని వెతకడం ఒక పనిగా మారిపోకూడదు. అది ఒక సహజవిధానంగానే సాగిపోవాలి! ఇందుకు స్థానికులను భాగస్వాములు చేసే వికేంద్రీకరణ విధానమే పరిష్కారం! చిన్న మధ్య తరహా పరిశ్రమలను, సర్వీసులను ప్రోత్సహించే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తే దాతలకోసం వెతికే పని ఉండదు!

**నవీన్ ఆర్‌జేవై**
**(సీనియర్ జర్నలిస్ట్)**
**ఎక్స్ వేదిక నుంచి సేకరణ**



# తెలంగాణలో కంటే.. ఏపీలోనే ఫించన్లు ఎక్కువ!

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "వైఎస్సార్సీపీ హయాంలో నొక్కిన బటన్లన్నీ కూటమి ప్రభుత్వమిచ్చే పింఛన్లతో సమానం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పిన నేను ఆ మాట ప్రకారం ముందుకెళ్తున్నాను. ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్లు అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు అందిస్తున్నాం. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది'' అని అన్నారు.

## మైహోమ్‌కు 25 ఎకరాలు

# ఎలా ఇచ్చారు?

(మొదటి పేజీ తరువాయి)



ఇస్తున్నట్టు హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సంతకం చేశారని గుర్తుచేశారు. ఇందుకు బదులుగా ప్రభుత్వం తిరిగి 397 ఎకరాలు ఇస్తున్నట్లు సంతకం చేసిందని అన్నారు. 534 ఎకరాల్లో 400 ఎకరాలు ఐఎంజీ భారత్‌కు, 120 ఎకరాలు ఉద్యోగ సంఘాలకు కేటాయించారని అన్నారు. ఐఎంజీ భారత్ ఒప్పందం ప్రకారం వ్యవహరించలేదని, దీంతో ఆ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళకుండా ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తు చేశారు. 400 ఎకరాలు ప్రభుత్వ భూమిగా కోర్టుల్లో కొట్లాడి ప్రభుత్వం సాధించిందని అన్నారు.



# లీగల్‌గా వెళుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వేస్తుంటే హఠాత్తుగా విద్యార్థులు, యూనివర్సిటీ అభ్యంతరం చెప్పడంపై ఈ సమావేశంలో భట్టి విక్రమార్క వివరాలు వెల్లడిస్తున్నారు. లీగల్‌గా అన్ని అంశాలు ప్రభుత్వ పక్షాన ఉన్నప్పటికీ ఈ ఆందోళనల వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని అందువల్ల న్యాయపరమైన అన్ని అంశాలను వివరించి ఆందోళన బాట పట్టిన విద్యార్థులను కన్విన్స్ చేసే విషయాన్ని ప్రజాసంఘాలతో భట్టి చర్చించినట్లు తెలుస్తోంది. అయితే ఈ భూముల విషయంలో ఓ వైపు విద్యార్థులు, మరో వైపు రాజకీయ పార్టీలు తమ పోరాటాన్ని ఉధృతం చేసిన క్రమంలో ప్రభుత్వం చెబుతున్న వాదనలను విద్యార్థులు ఏ మేరకు అంగీకరిస్తారు అనేది ఉత్కంఠగా మారింది.

**ప్రజల్లోకి తప్పుడు సమాచారం వెళ్లకుండా చూడాలి: సీఎం రేవంత్**

కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వానికి ఉన్న హక్కులు, వాటిపై ప్రభుత్వ ప్రణాళికలతో పాటు ఈ అంశంలో ప్రభుత్వం ఎలా వ్యవహరించాలి అనే అంశంపై మంత్రులకు సీఎం కీలక దిశానిర్దేశం చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా సమావేశం అయిన ఆయన కీలక అంశాలపై చర్చలు జరిపారు. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క హాజరైన ఈ సమావేశంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. హెచ్‌సీయూలో విద్యార్థి సంఘ నేతలను, అక్కడి సిబ్బందిని రాజకీయంగా రెచ్చగొట్టి ఈ ఆందోళనలు చేస్తున్నారనే అభిప్రాయాలను ఈ సమావేశం వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఆందోళనలపై వ్యవహరించాల్సిన తీరు, ప్రజల్లోకి తప్పుడు సమాచారం వెళ్లకుండా ఏం చేయాలనే దానిపై ఈ భేటీలో సీఎం మంత్రులకు వివరించినట్లు సమాచారం.



## బాణసంచా కర్మాగారంలో పేలుడు 17 మంది మృతి

**జర్నలిస్ట్ డైరీ ,అహమ్మదాబాద్ (ఏప్రిల్ 1):** గుజరాత్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బనస్కాంత జిల్లాలోని ఓ బాణసంచా కర్మాగారం లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు.దీసా పట్టణానికి సమీపంలో ఉన్న బాణసంచా కర్మాగారంలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడు కారణంగా కర్మాగారంలోని కొంత భాగం కూలిపోయినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్ చౌదరి తెలిపారు. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. ఆరుగురు గాయపడ్డారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది శిథిలాల కింద చిక్కుకుపోయిన కార్మికులను రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు జిల్లా పరిపాలన అధికారి ఒకరు తెలిపారు.

## పండగ వాతావరణంలో
# సన్నబియ్యం పంపిణీ

**మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక**

**అధికారులతో సీఎస్ శాంతకుమారి సమీక్ష**



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతాకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే.



## వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలన్న రాజాసింగ్

**జర్నలిస్ట్ డైరీ, న్యూ డిల్లీ (ఏప్రిల్ 1):** వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు.దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు.



## 2026 నాటికి నిర్మూలిస్తాం!

**సురక్షిత భారత్ కోసం మేం కృషి చేస్తున్నాం**

**నక్సలిజంపై మరోసారి అమిత్ షా ప్రకటన**

**జర్నలిస్ట్ డైరీ, న్యూ డిల్లీ (ఏప్రిల్ 1):** 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.'నేడు భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంభిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ నివేదించింది.




# బీసీ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి


**జనగణనలో కులగణను చేర్చాలి**

**జంతర్ మంతర్**
**బీసీ ఆజాదీ సత్యాగ్రహ దీక్షలో నేతలు**

**దీక్షకు మద్దతు తెలిపిన వివిధ పార్టీలు**

**జర్నలిస్ట్ డైరీ, ఢిల్లీ(ఏప్రిల్ 01):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని, వాటిని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశ వ్యాప్తంగా చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో జక్కని సంజయ్ నేత అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. బీపీ మండల్ మనుమడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో బీసీలను అగ్రవర్ణ పాలకులు అన్ని రంగాలలో అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ అడగకముందే అగ్రవర్ణాలలోని పేదలకు మోదీ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లను కల్పించారని విమర్శించారు. ఓబీసీలకు జనాభా ప్రతిపాదికగా దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త పోరాటాన్ని ముమ్మరం చేస్తామన్నారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన ఎంపీ రాజారాం సింగ్ మాట్లాడుతూ జక్కని సంజయ్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి తగీన ప్రాతినిధ్యం దక్కలంటే జనాభా లెక్కలు తేలాలని, బీసీల గణన తప్పకుండా జరగాలని, దానికోసం తమ పార్టీ పోరాటం చేస్తుందని, తాను పార్లమెంట్లోనూ ప్రస్తావిస్తానన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ బీసీ గణన కోసం తమ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, వినోద్ పవార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన కోసం జరిగే పోరాటంలో తమ పాత్ర కచ్చితంగా ఉంటుందని ప్రకటించారు. సీపీఐ ఢిల్లీ కార్యదర్శిలు శంకర్ లాల్, కేహేర్ సింగ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే బీసీలు అభివృద్ధి చెందాలని బీసీల అభివృద్ధి కోసం హక్కులు కావాలని, హక్కులు కావాలంటే లెక్కలు తేలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేషనల్ ఓబీసీ ఇంటలెక్షన్ ఫారం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్, ఆల్ ఇండియా ఓబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, చాపర్తి కుమార్, డా. పరికీపండ్ల అశోక్, సతీష్ పటేల్, కొంగర నరహరి తదితర వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

## 2024లో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి..




**జర్నలిస్ట్ డైరీ, రామగుండం (ఏప్రిల్ 1):** 202425 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం3 ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 65.11 లక్షల టన్నులు అనగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 500.90 క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 78 శాతం అనగా 389.52 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం జరిగిందన్నారు. అలాగే 2024 25 ఆర్థిక సంవత్సరంలో 78.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 6.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 9.54 లక్షల టన్నులు అనగా 157 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 40.80 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 39.40 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 97 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 7.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మార్చి నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.79 లక్షల టన్నులు అనగా 177 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.75 లక్షల టన్నులు అనగా 134 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. రామగుండం3 ఏరియాకు 202425 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన వారందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓరుగల్లు దద్దరిల్లేలా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**హన్మకొండ ఎల్కతుర్తిలో సభకు ఏర్పాట్లు**

**సభా స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు**

**జర్నలిస్ట్ డైరీ వరంగల్, (ఏప్రిల్ 1):** ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కేసిఆర్ నిర్ణయించిన క్రమంలో సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్‌తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు. పది లక్షల జన సమీకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్‌బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు.





# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజే ధమాల్**

**జర్నలిస్ట్ డైరీ, ముంబై (ఏప్రిల్ 1):** కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం సెన్సెక్స్ 1265.12 పాయింట్లు తగ్గి.. 76149.80 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక నిఫ్టీ 322.65 పాయింట్లు తగ్గి.. 23,196.70 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దానికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. శుక్రవారం రూ.4352.82 కోట్ల విలువ షేర్లను విక్రయించారు. ఇక ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావం పడే అవకాశం ఉందని గోల్ట్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగుతున్నాయి.

## ఆ భూములు ప్రభుత్వానివేనని.. వారం రోజుల క్రితమే చెప్పాం!

**వీసీ, రిజిస్ట్రార్‌లకు క్లారిటీ ఇచ్చాం**

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోంది**

**మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):** రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై చర్చ నడుస్తోంది. ఎన్నో జీవరాశులకు నివాసస్థలమైన వర్సిటీ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందని వర్సిటీ విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా ఈ వివాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ భూములను ఒక్క అంగుళం కూడా తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెందిన భూములు మాత్రమే తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో విపక్షాలు, కొన్ని సంఘాలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారం రోజుల క్రితమే హెచ్సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము సమావేశం అయ్యి, వారికి ఆ భూములు ప్రభుత్వానివే అని స్పష్టం చేశామని తెలిపారు. గత రెండు రోజులుగా సామాజిక మధ్యమాల్లో ఈ భూములపై అసత్య ప్రచారం చేస్తున్నారని.. అవన్నీ అబద్దాలని అన్నారు. అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్ లు, పీకాక్స్.. ఇతర వన్యప్రాణులను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయస్థానాల తీర్పుకు అనుగుణంగానే తీసుకుంటున్నామని.. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పనులకు అడ్డు తగిలితే ఎవ్వరినీ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.



# ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాన్వాయ్‌లో ప్రమాదం

## ఇద్దరికి గాయాలు

**జర్నలిస్ట్ డైరీ, సాగర్(ఏప్రిల్ 01):** నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాన్వాయ్‌లోని ఓ వాహనం పల్టీ కొట్టింది. నల్గొండ జిల్లా గుర్రంపోడు ఆలయ వార్షికోత్సవానికి వచ్చి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోడు మండలం వద్దిరెడ్డి గూడెం వద్ద ఘటన చోటుచేసుకుంది. వాహనం ఢీ కొట్టడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మంటలు చేలరేగాయి. భారీ ప్రమాదం తప్పింది. ఇద్దరి వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి.




# హెచ్‌సీయూ విద్యార్థులకు ప్రజాసంఘాల మద్దతు

## ధర్నాకు దిగిన నేతల అరెస్ట్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):** హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గేటు దగ్గర ప్రజాసంఘలు ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో సీపీఎం నాయకులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య , పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య , చందునాయక్ , పార్టీ మండల కమిటీ సభ్యులు కావలి జగన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ కుమార్ తదితరులను అరెస్ట్ చేసి యాచారం పోలీస్ స్టేషన్ తరలించారు.

# ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



**జర్నలిస్ట్ డైరీ, ఇబ్రహీంపట్నం(ఏప్రిల్ 01):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్, బీఆర్ఎస్‌వై మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివసాయి, మున్సిపాలిటీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాండ్రు మహేశ్, బీఆర్ఎస్ పార్టీ 6వ వార్డ్ అధ్యక్షులు సొప్పరి కరుణాకర్, యాచారం సురేశ్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

**జర్నలిస్ట్ డైరీ, పెగడపల్లి (ఏప్రిల్ 1):** ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, మంత్రి వర్గంలో చోటు దక్కాలని, ప్రజలకు అందుబాటులో ఉండి, ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న లక్ష్మణ్ కుమార్ సేవలు రాష్ట్రమంతా ఉపయోగపడేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆలయంలో స్వామి వారి పల్లకి సేవ నిర్వహించి, పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద కేక్ కట్ చేసి, కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, మండల నాయకులు కదారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఓయూ జేఏసీ చైర్మన్ కోలాపురి చంద్రశేఖర్, నాయకులు అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీరాం అంజయ్య, పటేల్ సత్యనారాయణ రెడ్డి, అజ్మీర అంజి నాయక్, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, కాసవేని కుమార్, మోదుంపల్లి ఎర్ర అంజయ్య, లక్ష్మణ్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, చాట్ల ప్రశాంత్, తడగొండ తిరుపతి, వడ్లూరి ప్రవీణ్ కుమార్, లింగంపల్లి మహేష్, నరేందర్, పెద్ద సత్యం, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు విష్ణు, నీరటి రాజేందర్, బుర్ర సంపత్ కుమార్, తడగొండ కుమార్, లక్ష్మణ్, పుల్కం జలపతి, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, ఆత్మకూరు అశోక్, మల్యాల ఎల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బడా బాబులకు కట్టబెట్టడం కోసమే హెచ్‌సీయూ భూముల వేలాన్ని నిలిపివేయాలి

## మానకొండూర్ బీఆర్ఎస్ నేత శేఖర్ బాబు



**జర్నలిస్ట్ డైరీ, బెజ్జంకి(ఏప్రిల్ 01):** హెచ్‌సీయూ భూముల వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూన్నామని మానకొండూరు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల భూముల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని, ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని, రోడ్ల మీద తిరగనియ్యమని హెచ్చరించారు. మొదటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని విద్యా విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే విశ్వవిద్యాలయాల భూములు అమ్మడమేనా ప్రశ్నించారు. నాటి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1973 లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ యూనివర్సిటీని గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాద్ అని కూడా అంటారన్నారు. ఇలాంటి భూములను బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టడం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నాడన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. అరెస్ట్ అయిన విద్యార్థులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ మీద కనీస అవగాహన లేని వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజలతోపాటు విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు.

# బంగారం @ రూ. 94,000



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 01):** బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పసిడి ధర నిత్యం పెరుగుతూ సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.94 వేల మార్కును దాటింది. దేశీయంగా పుత్తడి ధర ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర శుక్రవారం రూ.92,150 ఉండగా, నేడు రూ. 2,000 పెరిగి రూ.94,150కి చేరుకుంది. అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ అధికంగా ఉండటంతో ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 2025 క్యాలెండర్ సంవత్సరంలో బంగారం ధర ఇప్పటివరకు 18 శాతం పెరిగింది. జనవరి 1న రూ.79,390గా ఉన్న బంగారం ధర ఈ నాలుగు నెలల కాలంలో రూ.15,000 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 3,149 డాలర్లకు చేరుకుంది. అయితే, వెండి ధర స్వల్పంగా తగ్గింది. శుక్రవారం రూ.1,03,000గా ఉన్న వెండి ధర రూ.500 తగ్గింది.



# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం..

**సీఎం రేవంత్ రెడ్డి మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు..**

**పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**


**త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం..**

**కరీంనగర్ లో తాగునీటికి డోకా లేదు..**

**సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు..**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**జర్నలిస్ట్ డైరీ, కరీంనగర్ (ఏప్రిల్ 1):** భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






## ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధం
# అవకాశం వస్తే మరోసారి

**నాసా వ్యోమగాములు**
**సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటన**

**జర్నలిస్ట్ డైరీ, న్యూ డిల్లీ (ఏప్రిల్ 1):** అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి

**మాటలు కోటలు దాటితే.. అడుగు గడప దాటడం లేదు**
**రైతులను ఇంకెన్నిసార్లు మోసం చేస్తారు?: రైతు భరోసాపై హరీశ్‌రావు..**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ ఏప్రిల్ 1:** ;ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు. రైతు భరోసాపై ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే.. అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేసీఆర్.. నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు..డేట్లు మారుతున్నాయి.. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. కెన్నిసార్లు మోసం చేస్తారు రేవంత్‌రెడ్డి?. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడికక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు.

## ఏపీ రైతు సంఘం జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**దేవనకొండలో ఏఐకెఎస్ ప్రచార జీపుజాత ప్రారంభం.**

**జర్నలిస్ట్ డైరీ, దేవనకొండ (ఏప్రిల్ 1);** పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన కర్నూలులో నిర్వహించబోయే జాతీయ సదస్సు జయప్రదం చేయాలని ఆలూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచార నిమిత్తం జీపు జాత ను ఏపీ రైతు సంఘం దేవనకొండ మండల కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. జీపు జాత ను జండా ఊపి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల నాలుగవ తేదీన కర్నూల్ లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్ర, జాతీయ నేతలు మరియు వ్యవసాయ రంగ నిపుణులు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని రైతులు ఈ సదస్సులో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు వై. నాగేశ్వరరావు, పి. ప్రసాద్, పి. రాజన్న, దస్తగిరి, రామాంజనేయులు, వీరాంజి, రఫీ, శంకర్, కోదండ, శ్రీనివాసులు, నాగేంద్ర, బలరాముడు, నరేష్, గోవిందు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం

**బస్తాల కొద్ది అక్రమాలు**
**అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**
**అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**
**అక్రమ దారులు ఇచ్చే ముడుపులతో అధికారుల ఖుషి**
**నేరుగా రైసు మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**
**నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**
**బద్వేల్ లో దాదాపు ఐదు కోట్ల రూపాయల ఖర్చుతో ఒక స్మగ్లర్ ఇంటి నిర్మాణం ?**



**జర్నలిస్ట్ డైరీ బద్వేలు, (ఏప్రిల్ 1):** ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది. బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్ది చౌక బియ్యం తమిళ నాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. చౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి.

# సన్న బియ్యం పంపిణిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాష్ట్రంలోని 3 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ**
**ప్రభుత్వం ఇస్తున్న బియ్యంలో అనేక పోషకాలు**
**సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే గాంధీ**




**జర్నలిస్ట్ డైరీ, కూకట్ పల్లి, (ఏప్రిల్1), :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో ప్రతి "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకమని అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని తెలియచేశారు. ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీఫైడ్ బియ్యంలో ఐరన్ ,విటమిన్ బీ12, ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నయని తెలిపారు. ఈ బియ్యం స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయని చెప్పారు. త్వరలో అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , MD ఇబ్రహీం, ఎల్లం నాయుడు, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య,లింగయ్య , తిరుపతి, నరేష్ మరియు కాలనీ వాసులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనుల్లో కానరాని నాణ్యత..!

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**
**రోడ్డు పనులు పరిశీలించిన బీజేపీ నాయకులు**



**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల ప్రతినిధి, (ఏప్రిల్ 1):** ఒక సామాన్యుడు తాను ఇళ్ళు నిర్మించుకుంటే వందేళ్ళయినా చెక్కు చెదరకుండా ఉంటుందని అలాంటిది ప్రభుత్వం ఓ రోడ్డు నిర్మించాలంటే సలహాలు సూచనలు చేసే ఇంజనీర్లు, పర్యవేక్షించే అదికార యంత్రాంగం ఇవన్ని పెట్టుకున్న ప్రభుత్వం నిర్మించిన కట్టడాలు మున్నాళ్లకే కూలిపోతున్నాయని బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారు. వేమనపల్లి మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 80 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపిస్తున్నారు. నాసిరకం ఇసుకను వాడుతున్నారంటూ, మట్టి కలిసిన ఇసుకను ఉపయోగిస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. రోడ్డు కొలతలకు తగినట్లు ఉండటం లేదని, రోడ్డు వెడల్పు ఉన్నపటికీ మధ్యలో ఇసుకను పోసి రోడ్డు కాంక్రీట్ మందాన్ని తగ్గిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పుడు దానికి ప్రతిరోజు నీళ్ళను పోయాలని, కానీ ఇక్కడ నీళ్లు పోయడం లేదని, క్యూరింగ్ అవడం లేని కారణంగా, వేసవి కాలంలో రోడ్డుపైన పగుళ్లు ఏర్పడి రోడ్డు పూర్తిగా చెడిపోయే అవకాశం ఉందని అంటున్నారు. దీని వల్ల లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనే విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు, క్వాలిటీ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వేమనపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏటా మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఏనుముల వెంకటేష్, కంపెల అజయ్ కుమార్, కోయిల స్వామి, చౌదరి మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 న పాపన్న గౌడ్ 315వ వర్ధంతి

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో, ( ఏప్రిల్ 1);** తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు, బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించిన వీరుడు తెలంగాణ చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు మొగల్ల పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల అశ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజలను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం జరుపుకోవాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహాలకు పూల మాలలు వేసి లేని వద్ద పాపన్న చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాపన్న పోరాట చరిత్రను ప్రజలందరికీ వివరించి బీసీ లకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే రిలీజ్ చేయాలి

**జర్నలిస్ట్ డైరీ, పరిగి, (ఏప్రిల్ 1):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను వెంబడే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షులు కృష్ణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన దళిత బంధు పథకంలో భాగంగా గ్రౌండ్ పూర్తి చేసి ఎంపికైన లబ్ధిదారులకు పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే రిలీజ్ చేసి దళితులనీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమంది నాయకులు ఎస్సీల అభివృద్ధి కొరకు పాటుపడుతున్నామని గొప్పలు చెప్పడమే తప్ప ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన పథకాలను నిర్వీర్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన దళిత బంధు పతకాన్ని మొదటి విడుద విడుదల చేయడంతో లబ్ధిదారులు ఆర్థికంగా ఎదుగుతున్నారని అలాంటి పతకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేయడమేంటని ప్రశ్నించారు. అంబేద్కర్ భరోసా పేరు మార్చి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి స్పందించకపోవడం సిగ్గుచేటని చెప్పుకొచ్చారు. ప్రభుత్వంలో భాగమైన స్పీకర్ , గడ్డం ప్రసాద్ ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క ,ఉండి కూడా దళితుల అభివృద్ధి కొరకు మాట్లాడక పోవడం బాధాకరం అని వాపోయారు.

## కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలి..

**జర్నలిస్ట్ డైరీ, పరిగి, (ఏప్రిల్ 1);** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలను లాటరీ ధర ఎంపికైన లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ రైతు కార్మిక సంఘం పరిగి మండల అధ్యక్షుడు ఆర్ జంగయ్య అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కాకపోవడం ఏంటని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా ఎస్సీలకు ఎలాంటి లబ్ది చేకూరాలేదనీ ఎస్సీల కోసం కేటాయించిన బడ్జెట్ ఎటు పోతుందనీ, వేలకు వేలు ప్రజల ద్వారా పన్నులు కట్టించుకొని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వినియోగించుకోవడం సరైన పద్ధతి కాదని తీవ్ర అసహనం గురయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం కండ్లు కాయలు కాసే విధంగా ఎదురు చూశామని ఆ నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడం ఏంటని అన్నారు. పెండింగ్లో వున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే సబ్సిడీ రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర ముఖ్యమంత్రిగాని స్పందించి ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏ కృష్ణ మహారాజ్ (ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ ) జైపాల్, ఆర్లల్లయ్య సింహ ఈ శశికళ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్ వైశ్య యూత్ ఆధ్వర్యంలో
# పంచాంగ పఠనం

**జర్నలిస్ట్ డైరీ, కొత్తపేట(ఏప్రిల్ 01):** హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దండు రాజు, గౌరవ అతిథిగా అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సురేష్ కుమార్ సోమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మ ప్రచారం, సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని, సనాతన సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ సముద్రాల, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దైత, కోశాధికారి బాల వంశీకృష్ణ, జిల్లా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ 20242025 అధ్యక్షులు నరేష్ గుప్తా మాడిశెట్టి, ప్రధాన కార్యదర్శి నాగార్జున అలగెందుల, కోశాధికారి ఉదయ్ భాస్కర్ సరాబు, ప్రాజెక్టు అడ్వైజర్స్ శరత్ చంద్ర బొగ్గారపు, అరవింద్ గుడిశెట్టి, వెంకటేష్ శేరి ప్రాజెక్టు చైర్మన్స్ వినీత్ ఉప్పల, విష్ణు నార్ల, సందీప్ చౌక్కారపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్స్ సంతోష్ సముద్రాల, సందీప్ మోటూరి, శివకృష్ణ పంపాటి, ప్రశాంత్ నాగుబండి, నరేష్ గట్టు వీరితో పాటు నల్ల సంతోష్ కుమార్, భాశెట్టి శ్రీనివాస్, వరుణ్ బొగ్గారపు, సెక్రటరీ వంశీకృష్ణ శరబు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



**జర్నలిస్ట్ డైరీ, పరిగి, (ఏప్రిల్ 1):** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో కొత్తగా అవకాశం ఎవరికీ వరిస్తుందన్న ఆశలతో ఎంతోమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ లో అవకాశం ఇవ్వాలని ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తన సహచర ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఢిల్లీలో ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ తో కూడా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చెల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.




## సెలవు రోజుల్లోనూ పాఠాలు
# కోచింగ్ సెంటర్ బరితెగింపు
**సరూర్ నగర్‌లో బయటపడ్డ వేదాంతు విజ్ఞాన్ బండారం**

**జర్నలిస్ట్ డైరీ , హైదరాబాద్(ఏప్రిల్ 01):** రాష్ట్రంలో విద్యారంగం ఇష్టారాజ్యం అయింది. ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా, కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ ఇన్స్టిట్యూట్స్ పబ్లిక్ హాలిడే రోజుల్లో కూడా తమ తరగతులను కొనసాగిస్తుంటున్నాయి. తాజాగా, హైదరాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్ నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉగాది, రంజాన్ పండుగ రోజులను సెలవులుగా ప్రకటించినప్పటికీ, కోచింగ్ సెంటర్లు వాటిని పట్టించుకోకుండా విద్యార్థులను తరగతులకు హాజరుపరిచాయి. హైదరాబాద్ కొత్తపేటలో సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, రోహిత్ గౌడ్ ఎస్టేట్ లో నాలుగో అంతస్తులో ఫ్లాట్ నంబర్ 106లో "వేదాంతు విజ్ఞాన్" అనే కోచింగ్ సెంటర్ నడుస్తుంది. ఈ కోచింగ్ సెంటర్ జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్, ఎంసెట్ వంటి ప్రఖ్యాత పరీక్షలకు శిక్షణ ఇస్తుంది. ఇందులో 10 క్లాస్‌రూమ్స్‌లో 400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి, కోచింగ్ సెంటర్లు పండుగ రోజుల్లో కూడా తరగతులను నిర్వహిస్తున్నాయి. రంజాన్ పండుగ సందర్భంగా, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో సెలవులు ఇచ్చినప్పటికీ, హైదరాబాద్ కొత్తపేట ప్రాంతంలోని ఈ కోచింగ్ సెంటర్ మాత్రం విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులను కొనసాగించింది. సోమవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కోచింగ్ సెంటర్ ప్రతి విద్యార్థి నుండి సుమారు ఒక లక్ష రూపాయల ఫీజు వసూలు చేస్తున్నట్లు సమాచారం. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై పట్టించుకోకపోవడం కోచింగ్ సెంటర్లకు అనుకూలంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను
# పంపిణీ చేసిన రామచంద్ర

**జర్నలిస్ట్ డైరీ డెస్క్, (ఏప్రిల్ 1):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు అలాగే పెన్షన్ లబ్ధిదారులకు ఎన్డీఏ కూటమి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం అనేది లబ్ధిదారులకు ఎంతో సంతోషకరమైన విషయమని,గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే వాళ్ళని ఇప్పుడు ఆ సమస్య లేకుండా అధికారులకు ఒక్కరోజే ముందే డబ్బులు అందించి పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందని మాట్లాడారు.

## పోక్సో కేసు నిందితుడికి
# 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధింపు



**జర్నలిస్ట్ డైరీ, చైతన్యపురి,(ఏప్రిల్ 1):** చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించినందుకు గాను అరెస్టు అయిన కాసర్ల మహేష్ s/o నాగయ్య సూర్యాపేట జిల్లా వాసిని దోషిగా నిర్ధారించడం జరిగింది. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో U/S 376(AB), 376(2)(f) 324 IPC & section 5&6 ఆఫ్ పోక్సో చట్టం, చైతన్యపురి స్టేషన్ SC NO 241/2023, అత్యాచారం పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి మంగళవారం నాడు నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.5,000/ జరిమానా విధించబడింది. బాధితురాలికి రూ.5,00,000/ పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత డి.రఘు వాదనలు వినిపించారు.

## సన్న బియ్యం పంపిణీ
# నిరుపేదలకు వరం



**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో, ( ఏప్రిల్ 1);** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం నస్పూర్ లోని రేషన్ షాపులో మంచిర్యాల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు భీమ్ రవి, ఇతర నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది, సంక్రాంతి పండుగలకే కాదు.. రాష్ట్రంలోని పేదవాడు ప్రతిరోజు సన్న బియ్యం తిన్నానాడే నిజమైన పండుగని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని ఆ మేరకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ పథకం చాలా గొప్పదని అన్నారు. పేదలకు ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడంతో పాటు పౌష్టికాహారం అందజేయబడుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని సంక్షేమం ,అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలతో పాటు ప్రజలకు అవసరమయ్యే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని, రానున్న పది సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పద్మ, కాంగ్రెస్ నాయకులు భీమ్ శంకర్, నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని మార్చాలని ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించారు

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో, ( ఏప్రిల్ 1);** బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మగా మారి ఎస్సీ వర్గీకరణ పేరుతో విభజించి పాలిస్తూ దళితుల ఐక్యతను దెబ్బతీస్తూ, మనువాదాన్ని ముందుకు తీసుకెళ్లితూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ అన్నారు. మంగళవారం రోజు నస్పూర్ మండలం శ్రీరాంపూర్ లోని ఎయిమ్స్ స్కూల్ లో బింగి సదానందం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగని వారి ప్రయోగశాలలో ఒక వస్తువుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ నగ్న సత్యాన్ని తెలిసి కూడా వారి స్వార్థ రాజకీయ ఆర్థిక ప్రయోజనాల కోసం ఎస్సీ వర్గీకరణ కావాలని అసెంబ్లీలో బిల్లు పెట్టే విధంగా ఆ బిల్లును ఆమోదించేలా చేశారని ఆరోపించారు. దీని వల్ల దళితుల ఐక్యతను దెబ్బ తీయడం ముఖ్యంగా మాల మాల ఉపకులాలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్, నస్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు సారయ్య, ఉపాధ్యక్షులు పి రవి, నాయకులు రమేష్, యువ నాయకులు బన్నీ, భద్ర, తేజ, నరేష్, ప్రణయ్, సుజిత్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్ఐజీ కాలనీకి చెందిన మెట్ట భాగ్యమ్మకి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చెక్కు రూపేనా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశానని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే వినతి పత్రాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజు , నాయినేనీ చంద్రకాంత్ రావు, మారబోయిన రాజు యాదవ్,హరినాథ్, పురెందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో
# ఉద్యమలను ఆపలేరు
**సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు**
**భూముల వేలం ఒక నియంతృత చర్య..**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి అమ్మకాన్ని ఆపాలని పోరాడుతుంటే ఆ విద్యార్థులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గం అని సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు అన్నారు. మంగళవారం సీపీఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను కాపాడాలని చలో సెంట్రల్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని చేపట్టారు. కానీ వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. దీనిని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎన్ రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల అప్పులు చేసి అభివృద్ధికి కాకుండా ఖర్చులకు దారి మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పుల భారం తట్టుకోలేక భూములు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెంచుకొని సెంట్రల్ యూనివర్సిటీని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి యూనివర్సిటీ భూములను కాపాడడం కోసం ప్రజలు ప్రజాసంఘాలు విద్యావంతులు మేధావులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్, ఈశ్వర్ రాయి, కంటి గోపాల్ తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్
## అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** షాద్ నగర్ నియోజక వర్గం సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 2025 సంవత్సర డైరీని అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తేదీన ఎవరూ సెంట్రింగ్ పనులు చేయకూడదు అని, నెలలో ఒక రోజు అందరం కార్యాలయంలో కలుసుకొని చర్చించుకోవాలని కోరారు. మొదటిగా మనం డైరీను ఆవిష్కరించటం సంతోషించతగ్గ విషయమని అన్నారు. అందరం అసోసియేషన్ నియమ నిబంధనలు పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే అసోసియేషన్ బైలా ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రంగంపల్లి ఆంజనేయులు, అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు సబ్బావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పార్లావత్ రమేష్ నాయక్, కోశాదికారి టేకులపల్లి నర్సింలు, సభ్యులు రవి, లక్ష్మణ్, రాములు, వెంకటేష్, చందు, రాజు, అలి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.




చలివేంద్రంను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయమిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,MD ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య, నర్సయ్య,లింగయ్య , నరేష్, నర్సయ్య, బాలరాజు, నర్సింహ చారి, వేణు, కృష్ణం రాజు, యాదగిరి,నాగచారీ, శ్రీను, శ్యామ్ ప్రసాద్, విజయ్ కుమార్, కృష్ణ రావు, సంతోష్, వెంకటేష్, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, అనిల్ కుమార్, బాలకృష్ణ, లక్ష్మణ్, సాయి ,సాయి కుమార్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పంపిణీ వ్యవస్థలో
# విప్లవాత్మకమైన మార్పు
**పేదల ఆహార భద్రతకు**
**ప్రభుత్వం పెద్దపీట**
**నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా**
**సన్న బియ్యం పంపిణీ**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా చరిత్ర సృష్టించిందని తెలిపారు. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్ (మొగిలి గిద్ద), కొత్తూరు, కొందుర్గు, కేశంపేట, చౌదరి గూడెం, నందిగామ, షాద్ నగర్ టౌన్ లలో "సన్న బియ్యం" పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా మహిళలు ఆటపాటలతో అలరించారు. మొగలిగిద్ద గ్రామంలో ఓ మహిళ ప్రభుత్వ తీరును ప్రశంసిస్తూ పాడిన పాట అందరిని ఆకట్టుకుంది.

**దేశంలో ఎక్కడాలేని విధంగా..**

రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ ఇప్పుడు నియోజకవర్గంలో కూడా ప్రారంభం అయ్యిందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రజల నుండి మహిళల నుండి కనివిని ఎరుగని రీతిలో మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకరం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షుడని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీపై ప్రభుత్వం రూ.10,665 కోట్ల ఖర్చు పెట్టినా ఫలితం శూన్యం అని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెక్ పెట్టిందని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. త్వరలో కొత్త రేషన్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.



## కార్పొరేట్ల కోసమే
# ప్రభుత్వం పనిచేస్తుంది
**అందుకే ఈ నిర్బంధాలు, ఆంక్షలు..**
**ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏంటి..?**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 1):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి ప్రభుత్వం ఓ పథకాన్ని రూపొందించిందని, అందులో భాగంగానే వర్సిటీలో ఘోరమైన నిరంకుశ, నిర్బంధ అక్రమ పాలన కొనసాగుతోందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. తెలుగు మొదటి పండగ ఉగాది రోజు దొంగల్లా బుల్డోజర్లను పెట్టీ పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ ఆ భూములను ప్రభుత్వమే కబ్జాకు ప్రయత్నిస్తే అడ్డుకున్న విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టి, ఆడపిల్లలని కూడా చూడకుండా ఈడ్చుకుంటూ తీసుకెళ్లటం ఏంటని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలనా అని నిలదీశారు. అర్థరాత్రి బుల్డోజర్లతో పనులు చేయించటం ఏంటని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ పోరాటానికి మద్దతు ఇచ్చిన వారిని కూడా నిర్బంధించి అక్రమ అరెస్టులు చేయటం దేనికి సంకేతమని అన్నారు. 2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ స్పష్టం చేశారని, ఇప్పటి వరకూ భూమి ఎలా ఉందని ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని తేల్చిచెప్పారు అన్నారు. హద్దులు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను కూడా ఖండించారు. ఇప్పటి వరకూ భూమి సరిహద్దులు గుర్తించలేదని అన్నారు. అయినా ప్రభుత్వం మొండిగా వాదిస్తూ, కావాలనే ఇలాంటి నిర్బంధ ఖాండను కొనసాగిస్తూ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి పునరాలోచించాలని, నిర్బంధాలకు స్వస్థి పలకాలని, ఆ భూమిని యూనివర్సిటీ కి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# సత్తా చాటిన డెబ్యూ ఆటగాళ్లు వీళ్ళే!



ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీడ్ 18వ సీజన్ ఎంత గ్రాండ్ గా దేశ వ్యాప్తంగా జరుగుతుందో అందరికీ తెలిసిందే. అయితే ఈ ఐపీఎల్ లో చాలా మంది కొత్త ఆటగాళ్లు తమ సత్తా చాటేందుకు బరిలోకి వచ్చారు. ఇలా తమ మొదటి డెబ్యూ లోనే సత్తా చాటిన ఆటగాళ్లు ఎవరు? ఏయే జట్ల నుంచి ఉన్నారు అనేవి నిశితంగా చూద్దాం.

**విఘ్నేష్ పుత్తూర్ (ముంబై ఇండియన్స్) - లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్**

విఘ్నేష్ పుత్తూర్, కేరళకు చెందిన 24 ఏళ్ల ఎడమ చేతి మణికట్టు స్పిన్నర్ (లెఫ్ట్ ఆర్మ్), ముంబై ఇండియన్స్ (MI) తరపున చెన్నై సూపర్ కింగ్స్ (CSK) తో మార్చి 23, 2025న జరిగిన మ్యాచ్‌లో తన డెబ్యూ ఇచ్చాడు. అతను 4 ఓవర్లలో 32 పరుగులకు 3 వికెట్లు తీసి మ్యాచ్ విజయానికి కారణమయ్యాడు, CSK యొక్క కీలక బ్యాట్స్‌మెన్‌లైన రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, దీపక్ హుడాను ఔట్ చేశాడు. రెండు విధాలుగా బంతిని తిప్పే అతని సామర్థ్యం మరియు పెద్ద వేదికపై నియంత్రణ అతనికి MS ధోని నుంచి కూడా వ్యక్తిగత ప్రశంసలు తెచ్చిపెట్టాయి.

**బలాలు :**

పుత్తూర్ నుంచి కొన్ని టాక్టిక్స్, స్పిన్ బౌలింగ్ దాడికి ఒక ప్రత్యేక ఆకర్షణను జోడిస్తుంది, జస్ప్రీత్ బుమ్రా మరియు ట్రెంట్ బౌల్ట్‌లను లేమిని భర్తీ చేయవచ్చు.

**అతని ప్రభావం:**

అతని 3/32 CSKను పరిమితం చేయడంలో కీలకమైంది, అతని గేమ్‌ఛేంజర్ సామర్థ్యాన్ని నిరూపించింది. Xలోని పోస్ట్‌లు అతన్ని సీజన్‌లో అత్యుత్తమ అరంగేట్ర బౌలర్‌లలో ఒకరిగా హైలైట్ చేశాయి.

**ఫ్యూచర్ లో అవకాశాలు:**

IPL 2025లో మరిన్ని అవకాశాలతో, పుత్తూర్ స్థిరత్వం కొనసాగిస్తే ఒక బ్రేకౌట్ స్టార్‌గా ఉద్భవించవచ్చు.

**విప్రజ్ నిగమ్ (ఢిల్లీ క్యాపిటల్స్) - ఆల్-రౌండర్**

విప్రజ్ నిగమ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల యువ ఆల్‌రౌండర్, ఢిల్లీ క్యాపిటల్స్ (DC) కోసం ఒక ఓపెనర్ గా నిలిచాడు. DC యొక్క ఓపెనింగ్ గేమ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (LSG)తో, నిగమ్ 15 బంతుల్లో 39 పరుగులు సాధించి మ్యాచ్‌ను నిర్ణయించే కామియో ఆడాడు, ఇందులో ఐదు ఫోర్లు మరియు రెండు సిక్సర్లు ఉన్నాయి. అశుతోష్ శర్మతో బ్యాటింగ్ చేస్తూ, DC 66/5 వద్ద కష్టపడుతున్నప్పుడు 210 పరుగుల లక్ష్యాన్ని ఛేధించడంలో గేమ్‌ను తిరిగి తీసుకొచ్చాడు. అతని దూకుడు ఆట, బంతితో కీలక వికెట్ తో కలిపి, అతని ఆల్‌రౌండ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. మరొక గేమ్‌లో 12 బంతుల్లో 39 పరుగులు కూడా నమోదైనట్లు నివేదికలు తెలిపాయి, ఒత్తిడిలో పనితీరు చేయగల అతని సామర్థ్యాన్ని హైలైట్ చేస్తున్నాయి.

**బలాలు:**

నిగమ్ యొక్క నిర్భయ బ్యాటింగ్ మరియు త్వరగా ఆటను వేగవంతం చేసే సామర్థ్యం అతన్ని లోయర్‌ఆర్డర్ హిట్టర్‌గా ప్రమాదకరంగా చేస్తుంది. అతని బౌలింగ్ కూడా ఢిల్లీ జట్టుకి ప్లస్ గా మారింది.

**అతని ప్రభావం:**

LSGపై DC యొక్క ఉత్కంఠభరితమైన ఒక వికెట్ విజయంలో అతని యోగదానం కీలకమైంది, అతన్ని క్లచ్ పెర్ఫార్మర్‌గా ప్రశంసలు అందుకున్నాయి. X పోస్ట్‌లు అతని అరంగేట్ర ఆటను "నమ్మశక్యంగా" ఒత్తిడిలో ఉందని పొగిడాయి.

**ఫ్యూచర్ లో ఛాన్సులు:**

నిగమ్ ఇలాంటి ప్రభావవంతమైన ప్రదర్శనలను కొనసాగిస్తే, DC కోసం ఫినిషర్ మరియు ఆల్‌రౌండ్ ఆస్తిగా తన స్థానాన్ని బలపరచుకోవచ్చు.

**ప్రియాంష్ ఆర్య (పంజాబ్ కింగ్స్) - లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్**

ప్రియాంష్ ఆర్య, పంజాబ్ కింగ్స్ (PBKS) కోసం లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్, ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఒక ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టి, వేలంలో INR 3.80 కోట్లు పొందిన హైప్‌తో IPL 2025లోకి అడుగు పెట్టాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో, ఆర్య 23 బంతుల్లో 47 పరుగులతో తన పెట్టుబడిని సమర్థించాడు, ఏడు ఫోర్లు మరియు రెండు సిక్సర్లు కొట్టాడు. ఓపెనింగ్ బ్యాటింగ్ చేస్తూ, అతను శ్రేయస్ అయ్యర్‌తో కలిసి కేవలం 21 బంతుల్లో 51 పరుగులు జోడించి, PBKS ఇన్నింగ్స్‌కు బలమైన ఆరంభాన్ని అందించాడు.

**బలాలు:**

ఆర్య యొక్క విస్తృత షాట్‌ల శ్రేణి మరియు మొదటి బంతి నుండి దాడి చేసే ఉద్దేశ్యం అతన్ని డైనమిక్ టాప్‌ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా చేస్తుంది. బౌలర్లను ఆరంభంలోనే ఇబ్బంది పెట్టగల డామినేటెడ్ బ్యాటింగ్ అతని సామర్థ్యం గుర్తించదగినది.

**ప్రభావం:**

అతని వేగవంతమైన ఆట పంజాబ్ కింగ్స్ కి ఊపును ఇచ్చింది, తర్వాత వికెట్లు కోల్పోయినప్పటికీ మిడిల్ ఆర్డర్ ఆడుకోవడానికి వీలు కల్పించింది. అతని అరంగేట్రం అతని విలువను నిరూపించడంలో విస్తృతంగా ప్రశంసించబడింది.

ఫ్యూచర్ లో అవకాశాలు: ఆర్య యొక్క ఆత్మవిశ్వాసం మరియు ఫ్లెయిర్ అతను వివిధ బౌలింగ్ దాడులకు అనుగుణంగా ఉంటే PBKS వద్ద టాప్‌లో ప్రధాన స్థానాన్ని పొందవచ్చని సూచిస్తున్నాయి.

**అనికేత్ వర్మ (సన్‌రైజర్స్ హైదరాబాద్) - బ్యాట్స్‌మన్**

అనికేత్ వర్మ, మధ్యప్రదేశ్‌కు చెందిన హార్డ్‌హిట్టింగ్ బ్యాట్స్‌మన్, IPL 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) కోసం అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. లక్నో సూపర్ జెయింట్స్ (LSG)తో జరిగిన అరంగేట్ర మ్యాచ్‌లో, వర్మ 13 బంతుల్లో 36 పరుగులు సాధించాడు, ఇందులో ఐదు సిక్సర్లు ఉన్నాయి. అతని బిగ్‌హిట్టింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అదనంగా, ఢిల్లీ క్యాపిటల్స్ (DC) తో జరిగిన ఉన్నత స్థాయి సమరంలో, వర్మ 41 బంతుల్లో 74 పరుగులతో మ్యాచ్‌ను నిర్ణయించే ఆట ఆడాడు. ఈ ఇన్నింగ్స్, బహుశా ఆర్డర్‌లో పైకి వచ్చి, దూకుడు మరియు స్థిరత్వం యొక్క సమ్మేళనాన్ని కలిగి ఉంది, SRH ఒక పోటీ స్కోర్‌ను పోస్ట్ చేయడంలో లేదా ఛేధించడంలో సహాయపడింది.

**బలాలు:**

వర్మ యొక్క పవర్‌హిట్టింగ్ మరియు బహుముఖ ప్రజ్ఞ గుర్తించదగినవి. సులభంగా బౌండరీలను క్లియర్ చేయగల అతని సామర్థ్యం (లక్నో గేమ్‌లో కనిపించినట్లు) మరియు ఇన్నింగ్స్‌ను నిర్మించగల సామర్థ్యం (DCపై 74 ఆఫ్ 41లో స్పష్టమైనది) అతన్ని డ్యూయల్‌థ్రెట్ బ్యాట్స్‌మన్‌గా చేస్తుంది. అతని స్ట్రైక్ రేట్ మరియు అనుకూలత SRH బ్యాటింగ్ డెప్త్ ని పెంచుతాయి.

**తన ఎఫెక్ట్:**

లక్నోపై 36 ఆఫ్ 13 ఆట చివరి ఊపును అందించింది, అయితే DCపై 74 ఆఫ్ 41 గేమ్‌ఛేంజింగ్ ప్రయత్నంగా నిలిచింది, బహుశా SRH ఇన్నింగ్స్‌ను ఆధారం చేసింది లేదా వేగవంతం చేసింది. అతని ప్రదర్శనలు అతన్ని కేవలం కామియో స్పెషలిస్ట్ కాకుండా గణనీయమైన యోగదానం చేసేవాడిగా హైలైట్ చేస్తాయి. X పోస్ట్‌లు బహుశా అతని DC ఆటను బ్రేకౌట్ క్షణంగా గుర్తించాయి.

**ఫ్యూచర్ ఛాన్స్ లు:** ఇప్పటికే రెండు వైవిధ్యమైన ఇంకా ప్రభావవంతమైన ఆటలతో, వర్మ కేవలం కామియో స్పెషలిస్ట్ కంటే ఎక్కువగా నిరూపిస్తున్నాడు. అతను SRH కోసం కీలక మిడిల్‌ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా అభివృద్ధి చెందవచ్చు, స్థిరత్వం మరియు ఫైర్‌పవర్‌ను అందిస్తాడు.

**జీషాన్ అన్సారీ (సన్‌రైజర్స్ హైదరాబాద్) బౌలర్**

జీషాన్ అన్సారీ, హైదరాబాద్ జట్టు నుండి మరొక అరంగేట్రం ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రశంసనీయమైన ప్రదర్శనతో తన IPL ఆరంభాన్ని గుర్తించాడు. ఈ బౌలర్ 42 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు, SRH బౌలింగ్ ప్రయత్నానికి దోహదపడ్డాడు. అతని బాధితుల వివరాలు ఇంకా విస్తృతంగా నివేదించబడలేదు, కానీ అరంగేట్రంలో వికెట్లు తీసుకోవడం అతన్ని ఆశాజనక ప్రతిభగా గుర్తించింది.

**బలాలు:**

అన్సారీ యొక్క వికెట్‌తీసే సామర్థ్యం హైస్కోరింగ్ గ్రౌండ్‌పై అతని నైపుణ్యం మరియు స్థిరత్వాన్ని సూచిస్తుంది. Xలోని పోస్ట్‌లు అతన్ని IPL 2025 యొక్క టాప్ అరంగేట్ర బౌలర్‌లలో ఒకరిగా ఉంచాయి.

**ఎఫెక్ట్:**

అతని 3/42 DC బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడిని జోడించింది, పాట్ కమ్మిన్స్ మరియు మొహమ్మద్ షమీ వంటి SRH యొక్క అనుభవజ్ఞులైన బౌలర్లకు మద్దతు ఇచ్చే అతని సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

**ఫ్యూచర్ ఛాన్సులు:**

అన్సారీ యొక్క ఆరంభ విజయం అతను తన ఎకానమీ రేట్‌ను బెటర్ చేస్తే హైదరాబాద్ జట్టు కోసం నమ్మకమైన ఎంపికగా అభివృద్ధి చెందవచ్చని సూచిస్తుంది.

**అశ్వనీ కుమార్ (ముంబై ఇండియన్స్) - బౌలర్**

అశ్వనీ కుమార్, ముంబై ఇండియన్స్ కోసం బౌలర్, కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR)తో 24 పరుగులకు 4 వికెట్లతో అద్భుతమైన ప్రదర్శనతో తన ఆగమనాన్ని ప్రకటించాడు. టోర్నమెంట్‌లో తర్వాత తన IPL అరంగేట్రం చేసిన కుమార్ యొక్క స్పెల్ ఒక గుర్తించదగినది, KKR బ్యాటింగ్‌ను కూల్చివేసి, దాని ఖచ్చితత్వం మరియు ప్రభావానికి ప్రశంసలు అందుకుంది.

**బలం:**

కుమార్ యొక్క ఖచ్చితత్వం మరియు ఒకే స్పెల్‌లో వికెట్లు తీసే సామర్థ్యం అతన్ని ప్యూర్ క్లాస్ బౌలర్‌గా హైలైట్ చేస్తుంది, మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ గుర్తించినట్లు.

**తన ఎఫెక్ట్:**


అతని 4/24 గేమ్‌ఛేంజింగ్ ప్రదర్శనగా నిలిచింది, పుత్తూర్ మరియు బుమ్రాతో పాటు MI బౌలింగ్ బలాన్ని బలపరిచింది. X పోస్ట్‌లు అతన్ని భారత దేశం యొక్క ఫ్యూచర్ టీంకి బౌలింగ్ ప్రతిభలలో భాగంగా తీసుకుంటే బాగుటుంది అనే అభిప్రాయాలు వినిపించాయి.

**ఫ్యూచర్ అవకాశాలు:**


కుమార్ యొక్క అరంగేట్రం అతను ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, ముఖ్యంగా కీలక సందర్భాలలో MI కోసం కీలక వికెట్‌టేకర్‌గా మారవచ్చని సూచిస్తుంది.

ఇక ఫైనల్ గా IPL 2025 డెబ్యూ ఆటగాళ్లు విఘ్నేష్ పుత్తూర్, విప్రజ్ నిగమ్, ప్రియాంష్ ఆర్య, అనికేత్ వర్మ, జీషాన్ అన్సారీ, మరియు అశ్వనీ కుమార్ వారి ప్రదర్శనలతో టోర్నమెంట్‌ను మరింత రసవత్తరంగా సాగించారు. DCపై అనికేత్ వర్మ యొక్క 74 ఆఫ్ 41 అతని స్థానాన్ని మెరుగ్గా మార్చింది. పుత్తూర్ యొక్క స్పిన్ మాయాజాలం నుండి వర్మ యొక్క బ్యాటింగ్ వరకు, ఈ ఆటగాళ్లు టోర్నమెంట్ మంచి కథనాన్ని రూపొందిస్తున్నారు. వారి స్థిరత్వం మరియు అనుకూలత వారి దీర్ఘకాలిక ప్రభావాన్ని నిర్ణయిస్తాయి, కానీ ఇప్పటికి, వారు IPL 2025లో భారతదేశం యొక్క తదుపరి క్రికెట్ తరం యొక్క ప్లేయర్స్ గా లిస్ట్ లో ఉన్నారు.

# లక్నోపై పంజాబ్ గ్రాండ్ విక్టరీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో పంజాబ్ కింగ్ అద్భుతమైన ఆటతో మరో విజయాన్ని అందుకుంది. శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన కెప్టెన్సీతో పాటు సూపర్ బ్యాటింగ్ తో పంజాబ్ కింగ్ వరుసగా విజయాలతో ముందుకు సాగుతోంది. సిక్సర్ తో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవడంతో పాటు పంజాబ్ కు విన్నింగ్ రన్స్ కొట్టాడు అయ్యర్. ఐపీఎల్ 2025 13వ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పంజాబ్ కింగ్స్‌తో తలపడింది. అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో లక్నో టీమ్ ఓటమిపాలైంది. దీంతో రిషబ్ పంత్ టీమ్ ఆడిన మూడు మ్యాచ్ లలో రెండు ఓటములు చూసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పంజాబ్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్ కు దిగిన లక్నో టీమ్ భారీ స్కోర్ చేయలేకపోయింది. సొంత మైదానంలో లక్నో ఇన్నింగ్స్ గొప్పగా సాగలేదు. అయితే, నికోలస్ పూరన్ 44 పరుగులు, ఆయుష్ బదోని 41 పరుగులు, చివరలో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో 27 పరుగులు చేయడంలో లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. 172 పరుగుల టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కింగ్స్ అద్భుతమైన బ్యాటింతో అదరగొడుతూ కేవలం 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 177 పరుగులతో విజయాన్ని అందుకుంది. పంజాబ్ టీమ్ కు ఇది వరుసగా రెండో విజయం. పంజాబ్ టీమ్ ఓపెనర్ ప్రియాంష్ఆర్య సింగిల్ డిజిట్ (8 పరుగులు) కే అవుట్ అయ్యాడు. అయితే, మరో ఓపెనర్ ప్రభ సిమ్రన్ సింగ్ అద్భుతమైన ఆటతో అదరగొట్టాడు. సూపర్ బ్యాటింగ్ తో కేవలం 34 బంతుల్లో 69 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్ లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 52 పరుగులు, నేహల్ వధేరా 43 పరుగుల అజేయ ఇన్నింగ్స్ తో విజయాన్ని అందించారు. ఈ విజయంతో పంజాబ్ టీమ్ ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో 2వ స్థానంలోకి చేరింది. లక్నో టీమ్ 2 పాయింట్లతో 6వ స్థానంలోకి పడిపోయింది. 4 పాయింట్లతో నెట్ రన్ రేట్ ఆధారంగా విరాట్ కోహ్లీ టీమ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ లో ఉంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పంజాబ్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్ కు దిగిన లక్నో టీమ్ భారీ స్కోర్ చేయలేకపోయింది. సొంత మైదానంలో లక్నో ఇన్నింగ్స్ గొప్పగా సాగలేదు. అయితే, నికోలస్ పూరన్ 44 పరుగులు, ఆయుష్ బదోని 41 పరుగులు, చివరలో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో 27 పరుగులు చేయడంలో లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. వరుసగా బౌండరీలతో చెలరేగిన అతడిని ఫెర్గూసన్ ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తరువాత నికోలస్ పూరన్ (44; 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు) ఔటయ్యాడు. చాహల్ వేసిన 11.3 ఓవర్‌కు మ్యాక్స్‌వెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. మ్యాక్స్‌వెల్ వేసిన 4.5 ఓవర్‌కు షార్ట్ ఫైన్ లెగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చాడు. 35 3తో పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును పూరన్ ఆదుకున్నాడు. డేవిడ్ మిల్లర్(19), అయుష్ బదొని(41)తో కలిసి జట్టు స్కోర్ 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్థ శతకానికి చేరువైన పూరన్‌ను చాహల్ వెనక్కి పంపి లక్నో కష్టాలను మరింత పెంచాడు. అయితే.. బదొని సాధికారక ఇన్నింగ్స్ ఆడాడు. అబ్దుల్ సమద్(27)తో కలిసి 47 పరుగులు జోడించాడు. ఎడాపెడా బౌండరీలతో చెలరేగి వీళ్లిద్దరు జట్టు స్కోర్ 150 దాటించారు.



20 ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు తీయడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, ఫెర్గూసన్, మ్యాక్స్‌వెల్, మార్కో యాన్సెన్, చాహల్ తలో వికెట్ పడగొట్టారు. లఖ్‌నవూ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఛేదించేందుకు బరిలోకి దిగింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (69; 34 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సలు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (52*; 30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలు), వధేరా (42*; 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలు) దంచికొట్టారు.

# వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టిన కోహ్లీ

భారత జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అభిమానులకు తీపి కబురు చెప్పాడు. తన వీడ్కోలు గురించి ప్రచారమవుతున్న వదంతులను తోసిపుచ్చాడు. టీ20లకు రిటైర్మెంట్ పలికిన తాను వన్డేలకు అందుబాటులో ఉంటానని, వచ్చే వన్డే వరల్డ్ కప్‌లోనూ ఆడతానని చెప్పాడు విరాట్. ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగి ఆడుతున్న కోహ్లీ తాజాగా ఒక ఈవెంట్‌కు హాజరయ్యాడు. అక్కడ నిర్వాహకులు, అభిమానులు అతడిని 'మీ సుదీర్ఘ కెరియర్‌లో తర్వాతి పెద్ద అడుగు ఏంటీ?' అని అడిగారు. అందుకు.. తర్వాతి బిగ్ స్టెప్ అంటే.. ప్రస్తుతానికి కచ్చితంగా ఫలానా అని చెప్పలేను. కానీ, వచ్చే వరల్డ్ కప్ గెలవాలని ఉంది. అదే బహుశా నా కెరియర్‌లో మరో పెద్ద అడుగు అని బదులిచ్చాడు కోహ్లీ. అతడి సమాధానం విన్న అక్కడివారంతా చప్పట్లు కొడుతూ భారత స్టార్ ప్లేయర్‌కు మద్దతు తెలిపారు. వెస్టిండీస్ గడ్డపై నిరుడు టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన విరాట్.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.




సఫారీలను ఓడించి ట్రోఫీ గెలుపొందిన తర్వాత భావోద్వేగానికి గురైన అతడు.. పొట్టి ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు. అతడిని అనుసరిస్తూ కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలు టీ20లకు వీడ్కోలు పలికారు.



## హాకీకి వీడ్కోలు పలికిన వందనా కటారియా

భారత మహిళల హాకీ జట్టు చిరస్మరణీయ విజయాల్లో భాగమైన వందనా కటారియా వీడ్కోలు పలికింది. దేశం తరపున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆమె 32 ఏళ్ల వయసులో మంగళవారం రిటైర్మెంట్ ప్రకటించింది. 15 ఏళ్ల తన సుదీర్ఘ కెరియర్‌కు అల్విదా చెప్పడం బాధగానే వెల్లడించింది వందన. తనకెంతో ఇష్టమైన హాకీకి వీడ్కోలు పలుకుతున్నందుకు మనసులో బాధగానే ఉందని.. అయినా సరే నిర్ణయం తీసుకోలేక తప్పదని చెప్పింది వందన.'15 ఏళ్లుగా దేశానికి ప్రాతినిధ్యం వహించాను. నాలో చేవ తగ్గిందని వైదొలగడం లేదు. ప్రస్తుతం కెరియర్‌లో ఉన్నత స్థితిలో ఉన్నాను. ఫామ్‌లేమితో జట్టుకు దూరమైనప్పుడు కాకుండా.. నేను ఈ సమయంలోనే రిటైర్మెంట్ తీసుకోవడం సముచితంగా ఉంటుందని భావించాను. ఇప్పటికీ నేను గొప్పగా ఆడగలను' అని ఫార్వర్డ్ ప్లేయర్ తెలిపింది. చివరిసారిగా టీమిండియా తరపున భువనేశ్వర్‌లో జరిగిన ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ 202425లో ఆడింది వందన.

## అరుదైన ఫీట్‌ని సాధించిన సూర్యకుమార్ యాదవ్

**ముంబయి ఇండియన్స్ బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. ముంబయిలోని వాఖండే స్టేడియంలో సోమవారం రాత్రి కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఘనత విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో గెలిచి.. ఈ సీజన్‌లో ముంబయి తొలి విజయాన్ని నమోదు చేసింది. కేకేఆర్‌కు ఇది రెండో ఓటమి కాగా.. పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకట్టుకున్నారు. తొమ్మిది బంతుల్లో మూడు బౌండరీలు, రెండు సిక్సర్ల సహాయంతో 27 పరుగులు చేశాడు. దాంతో టీ20 క్రికెట్‌లో అరుదైన ఫీట్‌ని అందుకున్నాడు. టీ20 8వేల పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు.**





## రెండు నిమిషాల్లో ముగించేసిన 'ఆర్య-2'

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ అంటే ప్రేక్షకుల్లో ఎలాంటి సెన్సేషన్ నెలకొంటుందో అందరికీ తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఆర్య2' మూవీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మ్యూజికల్ హిట్‌గా నిలిచి అప్పట్లో సెన్సేషనల్ రెస్పాన్స్ అందుకుంది. అయితే, ఇప్పుడు ఈ సినిమా రీరిలీజ్‌కు రెడీ అయ్యింది. ప్రస్తుతం రీరిలీజ్ చిత్రాల ట్రెండ్ నడుస్తుండటంతో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 5న గ్రాండ్ రీరిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. అయితే, ఈ సినిమా రీరిలీజ్‌కు సంబంధించిన టికెట్ బుకింగ్స్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో దూసుకెళ్తుంది. ఈ సినిమా టికెట్ బుకింగ్స్‌కు సంబంధించి సంధ్య 35ఎంఎం థియేటర్‌లో కేవలం 2 నిమిషాల్లో సోల్డ్ ఔట్ అయినట్లు తెలిపింది. ఇక ఈ సినిమా రీరిలీజ్‌కు సాలిడ్ రెస్పాన్స్ వస్తుండటంతో ఈ మూవీ మంచి వసూళ్లు సాధించడం ఖాయమని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

### భారీ ధరకి విజయ్ 'జన నాయగన్'
## ఓటిటి హక్కులు!?

ఇళయ దళపతి విజయ్ హీరోగా పూజా హెగ్డే అలానే మమిత బైజు కీలక పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే "జన నాయగన్". విజయ్ కెరీర్లో చివరి సినిమాగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇపుడు శరవేగంగా కంప్లీట్ అవుతుంది. అయితే ఇంకో పక్క విజయ్ పాలిటిక్స్ లో కూడా బిజీగా ఉండడంతో దర్శకుడు హెచ్ వినోద్ అండ్ టీం ఈ సినిమాని మరింత త్వరగా కంప్లీట్ చేసే పనుల్లో ఉన్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా ఓటిటి హక్కులపై సాలిడ్ న్యూస్ ఇపుడు వినిపిస్తుంది. దీని ప్రకారం ప్రముఖ ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు ఈ చిత్రాన్ని భారీ మొత్తం ఇచ్చి సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తుంది. అయితే ప్రైమ్ వీడియో వారు ఏకంగా 121 కోట్లు ఇచ్చి జన నాయగన్ పాన్ ఇండియా ఓటిటి హక్కులు సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తుంది. ఇది విజయ్ కెరీర్లో లియో సినిమా తర్వాత అత్యధికం అన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా కేవిఎన్ ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది జనవరి 9న గ్రాండ్ గా ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు.





## మధుశాల రివ్యూ

ఈటీవీ విన్ ఓటీటీలో నేరుగా రిలీజ్ అయిన చిత్రం 'మధుశాల'. వరలక్ష్మి శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర మెప్పించిందో ఈ రివ్యూలో చూద్దాం. 1991 నేపథ్యంలో సాగే ఈ మూవీ కథలో ఎమ్మెల్యే సత్యం(గోపరాజు రమణ) మేనకోడలు పల్లవి(ఆన్నీ) కనిపించకుండా పోతుంది. దీంతో తన ప్రత్యర్థి వెంకట్ రావు(బెనర్జీ) దీనికి కారణమని ఎమ్మెల్యే ఆరోపిస్తాడు. అయితే, దీని వెనకాల మధురవాణి(వరలక్ష్మి శరత్ కుమార్), దుర్గ(మనోజ్ నందమ్)తో సహా పలువురు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే, వీరంతా ఎవరు..? ఎమ్మెల్యే, పల్లవితో వారికి ఎలాంటి విరోధం ఉంది? అసలు పల్లవి ఏమైంది..? ఆమె అదృశ్యం వెనకాల ఎవరు ఉన్నారు..? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. వరలక్ష్మి శరత్ కుమార్ తక్కువ స్క్రీన్ టైమ్ ఉన్నప్పటికీ డీసెంట్ వర్క్‌తో ఆకట్టుకుంది. నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో ఆమె ఆకట్టుకుంది. అయితే, ఆమె పాత్రలో కావాల్సిన డెప్త్ మిస్ అయ్యింది. మనోజ్ నందమ్ కూడా తన పర్ఫార్మెన్స్‌తో మెప్పించాడు. రఘు బాబు, గెటప్ శ్రీను, గోపరాజు రమణ, రవి వర్మ వంటి యాకర్స్ కూడా తమ పాత్రలో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశారు. 1990ల జరిగే కథ అయినప్పటికీ, ఇది ఔట్‌డేటెడ్‌గా అనిపిస్తుంది. ఈ సినిమా నెరేషన్ చాలా వీక్‌గా ఉంది. సినిమా ఎగ్జిక్యూషన్ చాలా నీరసంగా ఉండటంతో ప్రేక్షకులు ఈ సినిమాతో ఎంగేజింగ్ కాలేరు. సింపుల్ కథ అయినప్పటికీ బలమైన పాత్రలు ఈ సినిమాలో ఉండే అవకాశం ఉంది. కానీ, అవి మనకు కనిపించవు. చాలా పాత్రలు ఇందులో ఎందుకు ఉన్నాయో కూడా అర్థం కాదు. తనికెళ్ల భరణి లాంటి యాక్టర్‌ను వేస్ట్ చేసినట్లుగా అనిపిస్తుంది. చాలా సీన్స్ ఎందుకు వస్తున్నాయో.. ఎందుకు వెళ్తున్నాయో కూడా అర్థం కాదు. ఒక క్రైమ్ థ్రిల్లర్ కథకు కావాల్సిన టెన్షన్ ఈ సినిమాలో ఎక్కడా కనిపించదు. సీరియస్ ఇన్సిడెంట్స్ కూడా చాలా తేలికగా సాగిపోతాయి. వరలక్ష్మి శరత్ కుమార్ పర్ఫార్మెన్స్ బాగున్నా, ఆమె పాత్ర ఎలాంటి ఇంపాక్ట్ చూపించలేదు. ఆమె పాత్రకు సంబంధించిన సీన్స్ ఏమాత్రం ఆకట్టుకోని విధంగా సాగుతాయి. దర్శకుడు జి.సుధాకర్ 'మధుశాల' చిత్రాన్ని ఓ యావరేజ్ చిత్రంగా మలచడంలోనూ ఫెయిల్ అయ్యారు. వీక్ రైటింగ్‌తో పాటు ఏమాత్రం ఆకట్టుకోని స్క్రీన్ ప్లే ఈ సినిమాకు మేజర్ మైనస్ పాయింట్స్. సినిమాటోగ్రఫీ వర్క్ కొంతమేర డీసెంట్‌గా అనిపిస్తుంది. రీరికార్డింగ్ పనులు మాత్రం చాలా టెర్రిబుల్. సౌండ్ డిజైన్‌లో చిత్ర యూనిట్ చాలా జాగ్రత్త తీసుకోవాల్సింది. ఎడిటింగ్ వర్క్ కూడా చాలా దారుణంగా ఉన్నట్లు అనిపిస్తుంది. చాలా సీన్స్ ట్రిమ్ చేయాల్సిన అవసరం ఉన్నట్లు అనిపిస్తుంది. నిర్మాణ విలువలు పెద్దగా ప్రత్యేకంగా కనిపించవు. ఓవరాల్‌గా 'మధుశాల' ఎలాంటి ఆసక్తికర అంశాలు లేని ఓ డల్ చిత్రంగా నిలిచింది. వరలక్ష్మి శరత్‌కుమార్, మనోజ్ నందం పాత్రలు కొంతమేర ఆకట్టుకునే ప్రయత్నం చేసినా, మిగతా నటీనటులు ఏమాత్రం ఆకట్టుకోరు. ఇక ఈ చిత్ర స్క్రీన్ ప్లే చాలా వీక్‌గా ఉండటం ప్రేక్షకులను ఆకట్టుకోదు. ఈ సినిమాను స్కిప్ చేసి వేరొక ఎంటర్‌టైనింగ్ సినిమాను చూడటం బెటర్.



## పూజా హాట్ లుక్

ఒకప్పుడు టాలీవుడ్ ను ఏలిన హీరోయిన్స్ లో పూజా హెగ్డే ఒకరు. ఒక లైలా సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇక ఇచ్చింది. నాగ చైతన్య హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. కెరీర్ బిగినింగ్ లో పద్దతిగా నటించింది. ఆతర్వాత గ్లామర్ డాల్ గా మారిపోయింది. అల్లు అర్జున్ హీరోగా నటించిన డీజే సినిమాలో ఏకంగా బికినీ లో కనిపించి మెప్పించింది. ఆతర్వాత తన అందాలతో మెప్పిస్తుంది. ఇక పూజా హెగ్డే తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది. అలాగే తెలుగులో దాదాపు అందరు స్టార్ హీరోలతో కలిసి నటించింది ఈ అమ్మడు. కాగా ఇప్పుడు ఈ చిన్నది ఓ స్టార్ హీరోతో కలిసి నటిస్తుందని తెలుస్తుంది.ఇప్పటికే పూజా ఎంతో మంది యంగ్ హీరోలతో కలిసి నటించింది.. ఇప్పుడు సీనియర్ హీరోయిన్స్ తో రొమాన్స్ చేయడానికి రెడీ అవుతుందని తెలుస్తుంది. కాగా అప్పుడు కొడుకుతో కలిసి నటించిన పూజా హెగ్డే ఇప్పుడు తండ్రి రొమాన్స్ చేయడానికి రెడీ అవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆ సీనియర్ హీరో ఎవరో తెలుసా టాలీవుడ్ కింగ్ నాగార్జున. పూజా హెగ్డే అక్కినేని యంగ్ హీరోలతో నటించిన విషయం తెలిసిందే. నాగ చైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాలో నటించింది.

### 'మ్యాడ్ స్క్వేర్' సక్సెస్
# ప్రేక్షకుల విజయం
### నిర్మాత నాగవంశీ

'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్‌బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



- సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం.
- సీక్వెల్ హైప్ తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు.
- సెకండ్ హాఫ్ డల్ అయిందని కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, నిజానికి ప్రేక్షకులు సెకండ్ హాఫ్ నే ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్ గారి ట్రాక్ అందరికీ బాగా నచ్చింది.
- మ్యాడ్ స్క్వేర్ విడుదలకు ముందే.. కథ, లాజిక్స్ ని పక్కన పెట్టి ఈ సినిమాని చూడమని మేము కోరాము. ప్రేక్షకులు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, కేవలం నవ్వుకోవడానికి ఈ సినిమాని చూస్తున్నారు. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి.
- ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఎలాగైతే మూడు నాలుగు రోజుల్లో బ్రేక్ ఈవెన్ అయిందో.. మ్యాడ్ స్క్వేర్ కూడా నాలుగు రోజుల్లోనే దాదాపు అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అయింది. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.
- రివ్యూ అనేది ఒకరి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. నచ్చితే నచ్చిందని రాస్తారు, లేదంటే నచ్చలేదని రాస్తారు. అందులో తప్పు లేదు. అలా నిజాయితీగా ఇచ్చే రివ్యూలను మేము స్వాగతిస్తాము. కానీ, కొందరు సినిమాని చంపేయాలనే ఉద్దేశంతో.. రివ్యూ రాసి ఊరుకోకుండా, అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది తప్పు. సినిమా బతికితేనే, అందరం బాగుంటాం అనే విషయాన్ని గ్రహించాలి.

## 25 ఏళ్ళ లేక్మే ఫ్యాషన్ వీక్ ఈవెంట్ లో తారలు



